ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 18.11.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశం గత దశాబ్ద కాలంలో మౌలిక వసతుల కల్పనలో అపూర్వమైన విస్తరణను, విప్లవాత్మక డిజిటల్ పరివర్తనను, ఆర్థిక సమ్మిళితత్వాన్ని, సామాజిక అభివృద్ధిని సాధించిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు.

2. భారత వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య ఫిక్కీ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు.

3. ఆర్థిక భద్రత, సెమీకండక్టర్లు, కీలక ఖనిజాలు, హరిత ఇంధనం, రక్షణ రంగాల్లో భారత్-జపాన్ సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ కోరారు.

4. యూనివర్సిటీలను కేంద్రంగా చేసుకుని సమగ్ర జాతీయ క్రీడా వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ పిలుపునిచ్చారు.

**PREZ - SRCC**

భారత్ గత దశాబ్ద కాలంలో మౌలిక వసతుల కల్పనలో అపూర్వమైన విస్తరణను, విప్లవాత్మక డిజిటల్ పరివర్తనను, ఆర్థిక సమ్మిళితత్వాన్ని, సామాజిక అభివృద్ధిని సాధించిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. ఈ కాలంలో దేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని ఆమె పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని శ్రీ రామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ శతాబ్ది

ఉత్సవాల ముగింపు వేడుకల్లో రాష్ట్రపతి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ... వాణిజ్య నిర్వహణను సులభతరం చేసేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని, ఏ ఒక్క లబ్ధిదారుడూ మిగిలిపోకూడదనే కోణంలో సమర్థవంతమైన సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు. అనేక ప్రపంచ సవాళ్లు ఎదురైనప్పటికీ, ఇటీవలి సంవత్సరాలలో దాదాపు 50 కోట్ల మంది ప్రజలు తీవ్ర పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు.

NSD

**PM- FICCI (INDIA 2047)**

భారత వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య ఫిక్కీ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తారు. 'ఇండియా 2047' ఇతివృత్తంతో నిర్వహిస్తున్న ఈ సదస్సుకు దేశ, విదేశాల నుంచి ప్రముఖ పారిశ్రామిక దిగ్గజాలు, సీఈవోలు, రాయబారులు, దౌత్యవేత్తలు, విధానకర్తలతో సహా 2 వేల 5 వందల మందికి పైగా ప్రతినిధులు హాజరవుతారు. ఫిక్కీ సంస్థ ఆవిర్భవించి 2027 ఏప్రిల్ 7 నాటికి వందేళ్లు పూర్తి చేసుకోనున్న నేపథ్యంలో, 2026-27 సంవత్సరాన్ని ఈ సంస్థ శతాబ్ది ఉత్సవ సంవత్సరంగా జరుపుకుంటోంది.

NSD

**SHAH- ANTI TERROR CONFERENCE**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా రేపు న్యూఢిల్లీలో రెండు రోజుల పాటు జరగనున్న ఉగ్రవాద వ్యతిరేక సదస్సును ప్రారంభిస్తారు. దేశంలో ఉగ్రవాదాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తీసుకుంటున్న నిరంతర చర్యల్లో భాగంగా జాతీయ దర్యాప్తు సంస్థ ఈ సదస్సును నిర్వహిస్తోంది. 'సరిహద్దు ఉగ్రవాదం' అనే ప్రధానాంశంపై ఈ ఏడాది సదస్సులో చర్చిస్తారు. ఉగ్రవాదంపై సమన్వయంతో కూడిన ఉమ్మడి చర్యలు చేపట్టేందుకు అధికారిక, అనధికారిక మార్గాలను ఏర్పాటు చేయడం, భవిష్యత్ విధానాల రూపకల్పనకు తగిన సూచనలు అందించడం ఈ సదస్సు ప్రధాన ఉద్దేశం. విదేశాల నుంచి ఆధారాలు సేకరించడం, ఉగ్రవాద దర్యాప్తులో డిజిటల్ ఫోరెన్సిక్స్, డేటా అనాలిసిస్ వినియోగం, విచారణల సమర్థ నిర్వహణ వంటి అంశాలపై ఈ

సదస్సులో చర్చిస్తారు. రెండు రోజుల పాటు జరిగే సమావేశాలలో చట్టాన్ని అమలు చేసే వివిధ సంస్థలు తమ అనుభవాలను, ఉగ్రవాద దర్యాప్తులో ఉత్తమ పద్ధతులను పంచుకుంటాయి.

NSD

**IFFI-WEB SERIES-NOMINATION**

గోవాలో ఈనెల 20 నుంచి 28 వరకు జరిగే 57వ భారత అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో ఓటీటీ అవార్డుల విభాగంలో 'బెస్ట్ వెబ్ సిరీస్' అవార్డు కోసం ఐదు భారతీయ వెబ్ సిరీస్‌లు నామినేట్ అయ్యాయి. 'ఆదర్శ్ బాల్ విద్యాలయ', 'దేవ్‌ఖేల్', 'మేడ్ ఇన్ ఇండియా: ఏ టైటాన్ స్టోరీ', 'మాయాసభ: ది రైజ్ ఆఫ్ ది టైటాన్స్', 'ముసాఫిర్ కేఫ్' అనే ఐదు సిరీస్‌లు ఈ నామినేషన్లలో చోటు దక్కించుకున్నాయి. డిజిటల్ కంటెంట్ రంగంలో ప్రతిభను గుర్తించి, రచయితలు, దర్శకులు, నటులు, నిర్మాణ బృందాల సేవలను అభినందించేందుకు ఇఫీలో ఈ అవార్డును అందజేస్తారు.

NSD

**JAISHANKAR RAISINA TOKYO**

ఆర్థిక భద్రత, అధునాతన తయారీ రంగాలు, సెమీకండక్టర్లు, కీలక ఖనిజాలు, హరిత ఇంధనం, రక్షణ రంగాల్లో భారత్-జపాన్ సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ పిలుపునిచ్చారు. 'రైసినా టోక్యో 2026' ప్రారంభ సదస్సులో మాట్లాడుతూ ఆయన... మారుతున్న ప్రపంచ పరిస్థితులలో నమ్మకమైన భాగస్వామ్యాలు, సరఫరా, బలమైన జాతీయ సామర్థ్యాలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. స్వేచ్ఛాయుత, ఇండో-పసిఫిక్ ప్రాంతం కోసం కృషి చేస్తున్న భారత్, జపాన్ దేశాలు తమ జాతీయ ప్రయోజనాలను కాపాడుకుంటూనే విశ్వసనీయమైన సహకారాన్ని మరింతగా విస్తరించాలని తెలిపారు. క్వాడ్, జీ4, తూర్పు ఆసియా శిఖరాగ్ర సదస్సులలో సభ్యులుగా ఉన్న భారత్-జపాన్‌ల మధ్య బలమైన సంబంధాలు ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతిభద్రతలకు , బహుళ ధ్రువ ప్రపంచ ఆవిర్భావానికి ఎంతగానో దోహదపడతాయని జైశంకర్ స్పష్టం చేశారు.

బైట్ ... జైశంకర్

NSD

**MANDAVIYA- SPORTS MEETING**

యూనివర్సిటీలను కేంద్రంగా చేసుకుని సమగ్ర జాతీయ క్రీడా వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా ఉన్న 13 క్రీడా విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, ప్రతినిధులతో న్యూఢిల్లీలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. క్రీడా విశ్వవిద్యాలయాలను మొత్తం క్రీడా వ్యవస్థకు కేంద్రాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇక్కడ అథ్లెట్లు, కోచ్‌లు, శిక్షణ, పరిశోధనలు, పోటీలు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు అన్నీ ఒకేచోట అభివృద్ధి చెందాలని ఆయన పేర్కొన్నారు. దేశంలో నిపుణులైన క్రీడాకారులు, బలమైన వ్యవస్థగత సామర్థ్యాలను పెంపొందించడానికి క్రీడా విజ్ఞాన శాస్త్రం, క్రీడా చట్టం, క్రీడా పర్యాటకం వంటి వర్ధమాన రంగాలలో ప్రత్యేక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంపై యూనివర్సిటీలు దృష్టి పెట్టాలని సూచించారు.

NSD

**DG-AIR**

సీనియర్ ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారి ఎల్. మధునాగ్ ఈరోజు ఆకాశవాణి డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవిని చేపట్టడానికి ముందు ఆయన ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్స్ రిజిస్ట్రార్‌గా పని చేశారు. 1994 బ్యాచ్‌కు చెందిన ఐఐఎస్ అధికారి అయిన మధునాగ్... సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్, దూరదర్శన్‌తో సహా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన పలు మీడియా విభాగాలలో పని చేసిన అనుభవం ఉంది.

NSD

**CYCLONE AKVAN**

బంగాళాఖాతంలో ఏర్పడిన 'అక్వాన్' తుఫాను ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతోంది. ఈ ఉదయానికి అక్వాన్ తుఫాను తీవ్ర తుఫానుగా బలపడింది. రేపు సాయంత్రానికి మరింత బలపడి అతి తీవ్ర తుఫానుగా మారుతుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో నెల్లూరు, విశాఖపట్నం మధ్య ఆంధ్రప్రదేశ్, యానాం తీరాలను ఈ తుఫాను దాటే అవకాశం ఉంది. శుక్రవారం, శనివారాల్లో తెలంగాణలో కూడా భారీ నుండి అతి

భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. మరోవైపు, ఒడిశా ప్రభుత్వం ఎనిమిది జిల్లాల్లో రెండు లక్షల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు గుర్తించింది.

**NSD**

**VAISHNAW - CYCLONE RAILWAYS PREPARENESS**

అక్వాన్ తుపాను నేపథ్యంలో భారతీయ రైల్వేల సన్నద్ధతను రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్... సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి సమీక్షించారు. ప్రయాణీకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, రైల్వే మౌలిక సదుపాయాల పరిరక్షణ, రైలు సర్వీసుల క్రమబద్ధీకరణ, అలాగే పునరుద్ధరణ పనుల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించేందుకు డివిజనల్, జోనల్, రైల్వే బోర్డు స్థాయిలలో ప్రత్యేక వార్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు రైల్వే మంత్రిత్వ శాఖ వెల్లడించింది. తక్షణ సహాయక చర్యల కోసం అవసరమైన సామాగ్రి, పునరుద్ధరణ యంత్రాలు, సిబ్బందిని ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచామని తెలిపింది. ప్రయాణీకులకు అసౌకర్యం కలగకుండా రైళ్ల రాకపోకలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక యంత్రాంగం, విపత్తు నిర్వహణ సంస్థలతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తున్నామని పేర్కొంది.

NSD

**BHUPENDRA EP-I 18.11.2026**
**PM- FICCI (INDIA 2047)**

Prime Minister Narendra Modi will inaugurate the Annual General Meeting and Annual Convention of the Federation of Indian Chambers of Commerce and Industry (FICCI) at Bharat Mandapam in New Delhi tomorrow. He will also address the gathering on this occasion. The convention, themed 'India 2047', will see the participation of over 2,500 delegates, including industry stalwarts, CEOs, ambassadors, diplomats, and policymakers. The year 2026-27 marks the centenary year for FICCI, as the organization will complete 100 years since its inception on April 7, 2027.

**<><>ANURAG/ANAND/1707**

**BHUPENDRA EP-I 18.11.2026**
**PREZ - SRCC**

President Droupadi Murmu today said that India has achieved unprecedented expansion of infrastructure, revolutionary digital transformation, financial inclusion, social development in the last ten years. She added that during the period the country also remained as the fastest growing economy. The President made these remarks while addressing the valedictory ceremony of the centenary celebrations of Shri Ram College of Commerce in New Delhi. The President said that ease of doing business has been given a high priority and effective welfare measures have been implemented with the approach of leaving no targeted beneficiary uncovered. She said that around 50 crore people have come out of extreme poverty in the recent years, and this achievement was made possible amid several global challenges. She added that the youth of the country should define their aspirations with the approach of 'Of India, By India and For India'.

**<><>SAMARTH/ANAND/1706**

**BHUPENDRA EP-I 18-11-2026**

**VAISHNAW - CYCLONE RAILWAYS PREPARENESS**

Union Minister of Railways, Ashwini Vaishnaw, has reviewed Indian Railways' preparedness in view of the approaching Cyclone Akvan with the General Manager of South Coast Railway and other senior railway officials. The Minister directed railway officials to take all necessary precautionary measures, with special emphasis on passenger safety, protection of railway infrastructure, regulation of train operations and advance restoration planning. Ministry of Railways said that dedicated war rooms have been activated at Divisional, Zonal and Railway Board levels to ensure real-time monitoring, effective coordination and prompt response to any eventuality. It added that essential materials, restoration machinery and manpower have been kept ready for immediate deployment. The Ministry also said that continuous monitoring of train operations is being undertaken to minimize passenger inconvenience. The preparedness measures also include close coordination with State Government, local administration and disaster management agencies. The Ministry further said South Coast Railway remains on high alert to safeguard passengers and railway assets, ensure effective emergency response and to facilitate swift operation of train services following the cyclone.

**<><>SAMARTH/ANAND/1628**

**SHAILESH DP-I 18.11.2026**
**MANDAVIYA- SPORTS MEETING**

Youth Affairs and Sports Minister Dr Mansukh Mandaviya today called for a Integrated National Sports Ecosystem built Around universities. The Minister said this while chairing a meeting in New Delhi with 13 Sports Universities from across India. Dr Mandaviya said that the government's vision is to make sports universities the hub of the entire sports ecosystem, where athletes, coaches, training, research, competitions, and world-class infrastructure are all developed together. He said that universities must focus on developing specialised expertise in emerging sectors such as Sports Science, Sports Law, and Sports Tourism to develop skilled professionals and strong institutional capabilities in these fields across the country. The Sports Minister encouraged all universities to develop their own expertise in particular sports to benefit the country.

**SHIVANG/1350 HRS**

**BHUPENDRA::RZ EP-I 18.11.2026**
**IFFI-WEB SERIES-NOMINATION**

The 57th International Film Festival of India (IFFI) is set to take place in Goa from 20th to 28th of this month with five Indian web series nominated for the Best Web Series Award under the OTT Awards category. The nominations recognise the growing creative potential and diversity of India’s rapidly expanding digital entertainment industry. The five nominated series are Adarsh Baal Vidyalaya, directed by Himank Gaur; Devkhel, directed by Chandrakant Lata Gaikwad; Made in India: A Titan Story, directed by Robbie Grewal; Mayasabha: The Rise of the Titans, directed by Deva Katta; and Musafir Café, directed by Ruchir Arun. The nominations bring together a diverse range of original Indian productions, reflecting the evolving storytelling landscape across the country’s OTT platforms. The selected series highlight the increasing prominence of web-based content in India’s entertainment industry. The Best Web Series Award at IFFI aims to recognise excellence in original digital content and acknowledge the contributions of writers, directors, creators, actors and production teams. The award also underscores the growing importance of OTT platforms as a significant medium for innovative storytelling and cinematic expression. The nominations will be among the highlights of the OTT Awards at the nine-day festival in Goa.

**<><><> NIKHIL UPADHYAY/ PANAJI/ MAIL/ 1649**

**SHIVANG/ 1804 HRS**

**BS EP-I 18.11.2026**

**SHAH- ANTI TERROR CONFERENCE**

Home Minister Amit Shah will inaugurate the two-day Anti-Terror Conference in New Delhi tomorrow. The conference is being organised by the National Investigation Agency (NIA) as a part of a continued effort to bolster the nation's collective response to terrorism. This year's conference will deliberate on the theme 'Cross-Border Terrorism. It seeks to establish formal as well as informal channels that enable coordinated and concerted action against terrorism. The conference also aims at contributing substantive inputs towards the formulation of future policy. The conference sessions will address a range of subjects, including, obtaining evidence from foreign jurisdictions, the application of digital forensics and data analysis in counter-terrorism investigations, and the effective management of trials. Sessions will also cover countering radicalisation and emerging hybrid threats to national security. Over the two days, the deliberations will enable law enforcement agencies to share their experiences, highlight good practices in handling counter-terrorism matters and draw upon lessons learnt from terror investigations.

**BS EP-I 18.11.2026**

**DG-AIR**

Senior Indian Information Service officer L Madhu Nag today joined as the Director General of Akashvani. Before being appointed to the post, Mr Nag was working as Registrar of Indian Institute of Mass Communication IIMC Delhi. A 1994-batch IIS officer, Mr Nag has a vast experience of working in several media units of the Information and Broadcasting Ministry, including Central Bureau of Communication and Doordarshan.

**<><>ANUPAM/1807**

**BHUPENDRA EP-II 18/11/26**

**JAISHANKAR RAISINA TOKYO**

External Affairs Minister Dr S Jaishankar has called for strengthening India-Japan cooperation in key areas, including economic security, advanced manufacturing, semiconductors, critical minerals, clean energy and defence. Addressing the inaugural event of Raisina Tokyo 2026, Dr Jaishankar said the rapidly changing global landscape has made trusted partnerships, supply chain diversification and stronger national capacities

increasingly important.

Dr Jaishankar said India and Japan, as leading nations of the Indo-Pacific committed to a free and open region, must deepen reliable cooperation while safeguarding their national interests and promoting regional stability. He Jaishankar said the transformation of India, particularly since 2014, has improved the country's infrastructure, business environment and manufacturing potential, making it an increasingly attractive destination for Japanese investment and production. He also highlighted India's progress in education, skill development, innovation and start-ups, citing opportunities for cooperation in digital technology, space, drones, healthcare and defence. The Minister identified artificial intelligence, pharmaceuticals, information and communication technology and clean energy among the areas offering greater scope for bilateral collaboration. Calling for stronger people-to-people ties, he stressed the need to expand exchanges in education, culture and language.

Dr Jaishankar outlined five defining features of the current global landscape- repeated shocks to the international system, weaponisation and strategic chokepoints, extreme competition and greater risk-taking, de-risking and diversification, and the growing importance of trusted partnerships.

Dr Jaishankar said India and Japan are members of the Quad, partners in the G4 initiative for United Nations reform and participants in the East Asia Summit. He said stronger India-Japan ties would contribute to stability and security in the Indo-Pacific and strengthen the foundations of a multipolar Asia and a multipolar world.

**<<<>>> SANJIO/JAISHANKAR X/1749**